క్లుప్తంగా

సీఎంను కలిసిన ప్రభుత్వ విప్


సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కొండ సురేఖతో ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్

వేములవాడ: రాష్ట్ర మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమశాఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సచివాలయంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశ అనంతరం హాల్‌లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

విప్ 'ఆది'కి సన్మానం

వేములవాడ: తమలోని కళను ప్రదర్శించుకునేందుకు పవిత్రమైన శివార్చన కార్యక్రమంలో తమకు అవకాశం కల్పించిన ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ సేవలను తామెప్పుడు మర్చిపోమని జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య, వేములవాడ నృత్య కళానికేతన్ సేవాసంస్థ కళాకారులు పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ఆదిని ఘనంగా సత్కరించారు. మహాశివరాత్రి జాతర వేడుకల్లో భాగంగా నిర్వహించిన శివార్చన సాంస్కృతిక కార్యక్రమాల్లో శివసాక్షాత్కారం నాటకప్రదర్శన, మహిళా కళాకారుల కోలాట ప్రదర్శనకు విశేష స్పందన వచ్చిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు యెల్ల పోశెట్టి, గౌరవ అధ్యక్షుడు బొడ్డు రాములు, జిల్లా అధ్యక్షుడు సావనపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, సేవాసంస్థ అధ్యక్షుడు మాన్వాడ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి వెంపటి సంతోష్‌కుమార్, పడిగెల స్వప్న, కల్లెడ నర్సవ్వ, యెల్ల లత, పందిరి విజయ, పల్లికొండ రుక్మిణి, పల్లికొండ సుమలత, పల్లికొండ లక్ష్మి, పల్లికొండ పద్మ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తంగళ్లపల్లి: ఇల్లందకుంట మండలం సిరికొండ గ్రామంలో సోమవారం రాత్రి వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఎంపీపీ వుట్కూరి వెంకటరమణారెడ్డి, రజక సంఘాల సమన్వయ కమిటీ అధ్యక్షుడు బస్వ రాజు శంకర్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేశ్, ఉపాధ్యక్షుడు తెలంగాణ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు చింతలతాడెం పోశవ్వ, నాయకులు శ్రీనివాస్, బిపి.రాము, బాలమల్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శిక్షణ



వేములవాడఅర్బన్: పర్యావరణ పరిరక్షణకు వ్యర్థ పదార్థాల పునర్ వినియోగం చేయాల్సిన ఆవశ్యకత ఉందని కళాశాల ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వ్యర్థ పదార్థాల పునర్ వినియోగం ద్వారా కళాత్మకమైన వస్తువుల తయారీపై విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాత పేపర్లు, వాడి పారేసిన ప్లాస్టిక్ బాటళ్లు తదితరాలను ఉపయోగించి పేపర్ బ్యాగులు, పెన్ స్టాండ్ వంటి వస్తువులను రూపొందించినట్లు తెలిపారు. కో ఆర్డినేటర్ మధు రాజేశ్, వెంకటేశ్వర్లు, అఫ్సారి ఉస్మాని, ప్రభాకర్, శ్రీనివాసులు, నారయణ, నర్సయ్య, మధుబాబు, అర్జున్, రమేశ్ బాబు తదితరులు ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

సిరిసిల్లటౌన్: అన్ని ప్రభుత్వ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ హాస్టల్‌లో సందర్శించి భోజన సదుపాయాలు, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ప్రతి వసతిగృహాల్లో భోజనాన్ని అందించి పెరిగిన మెస్‌చార్జీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు ఇల్లందుల ప్రకాశ్, మట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మాక్ పోలింగ్

కోనరావుపేట: మండలంలోని కొలనూర్ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులే పోలింగ్ సిబ్బందిగాను, కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లుగా పనిచేశారు. మరో ఇద్దరు విద్యార్థులు సునైనా, ఓరుగంటి మనీష్ పోటీచేయగా, సునైనా 51 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారన్నారు. రిటర్నింగ్ అధికారిగా సిరిగిరి రవీందర్, ప్రధానోపాధ్యాయుడు కే. ఎల్లయ్య, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి


గంభీరావుపేట: వీడ్కోలు వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు


ముస్తాబాద్: ఉపాధ్యాయులతో పదో తరగతి విద్యార్థులు

వీర్నపల్లి: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ విశ్వనాథం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అంతకముందు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలంలోని దమ్మన్నపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు మట్లాడుతూ.. పరీక్షల్లో భయం వీడాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు వేంకటేశ్వర్ రావు, సత్యనారాయణ, కొమురయ్య, ఉపాధ్యాయులు నారాయణ, సంపత్‌కుమార్, రాజు, శ్రీధర్, శ్రీధర్, పాశం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు కృషిచేయాలని ఆవునూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దికుంట లక్ష్మణ్ అన్నారు. పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలని హెచ్ఎం అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సహకరించాలి

వీర్నపల్లి: మండల అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో పలు అభివృద్ధి పనులకు ఎంపీపీ మలోతు భూలలతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి మంజూరైన పనులు చేపట్టామన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ మాట్లాడుతూ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల డైనింగ్ హాల్‌కు రూ. 5లక్షలు, అంగన్‌వాడీ కేంద్రం ప్రహరీ నిర్మాణానికి రూ.5లక్షలు, గర్జనపల్లిలో ఎంపీపీఎస్ అంగన్‌వాడీ మధ్య ప్రహరీ నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరయ్యాయన్నారు. జెడ్పీ కోఆప్షన్ చాంద్ పాషా, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, ఎంపీటీసీ అరుణ్ కుమార్, ఎంపీవో నరేశ్ కుమార్, మాజీ సర్పంచ్ దినాకర్, మాజీ ఉపసర్పంచ్ రవి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, మహిళా అధ్యక్షురాలు మంజుల, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేశ్ నా యక్, మండల నాయకులు కాంతయ్య, మదన్ లా ల్ నాయక్, ఎస్సీసెల్ గ్రామ అధ్యక్షుడు దేవయ్య, నాయకులు దేవానందం, ప్రధానోపాధ్యాయురాలు వకుళ, ఎస్ఎంసీ చైర్మన్ జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు


అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న నాయకులు

1048 రోజులుగా అన్నదానం



వేములవాడ: దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం మంగళవారం నాటికి 1048వ రోజుకు చేరింది. లక్ష్మీగణపతి కాంప్లెక్స్, రాజన్న ఆలయం, బీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని మైవేములవాడ ట్రస్ట్ ప్రతినిధులు నిర్వహించారు. డాక్టర్ కోటగిరి మనోహర్ – గీతారాణి దంపతులు, గుర్రం లత– అశోక్ హైదరాబాద్‌కు చెందిన ఆదిరాజపల్లి విజయ– అనంత ప్రసాద్ శర్మ, పెద్దిరాజు మాధవరాజు– సంధ్య, శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత –వెంకటేశ్వరరావు, ప్రతాప స్వప్న–సంపత్, నగుబోతు జ్యోతి– రవీందర్, గణాచారి మఠం శైలజ – సాంబశివు ఉన్నారని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేశ్, ప్రతాప నటరాజు, చల్లా సత్తయ్య, గౌండ ప్రసాద్, సగ్గు రాహుల్, గుర్రం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట(సిరిసిల్ల): కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం అన్నారు. మండలకేంద్రంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి సౌజన్యంతో లేబర్ కార్డు కలిగిన వారి కుటుంబ సభ్యులకు నెలరోజుల పాటు కుట్టు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళవారం కుట్టు మిషన్లు, ధ్రువపత్రాలను ఆయన అందించారు. శిక్షకుడు సంతోషిణి, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, మహిళలు పాల్గొన్నారు.


కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న మృత్యుంజయం

బాధ్యతలు చేపట్టిన బోయినపల్లి ఎస్సై

బోయినపల్లి(చొప్పదండి): బోయినపల్లి ఎస్సైగా దూలం పృథ్వీధర్‌గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన ఎల్. శ్రీకాంత్ సిరిసిల్ల ఎస్బీ విభాగానికి బదిలీ అయ్యారు. ఎస్బీ విభాగంలో పనిచేస్తున్న పృథ్వీధర్ బదిలీలో భాగంగా బోయినపల్లి వచ్చారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్సై పృథ్వీధర్ గౌడ్

మౌలిక వసతుల కల్పనకు కృషి

ముస్తాబాద్: గిరిజన తండాల్లో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జెడ్పీటీసీ సభ్యుడు గుండం నర్సయ్య అన్నారు. మండలంలోని సేవాలాల్‌తండాలో సీడీఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించి, డ్రైనేజీ, బోరుబావి పనులకు మంగళవారం భూమిపూజ చేశారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయలు మంజూరు చేయించారన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, ప్రత్యేకాధికారి వంశీకృష్ణ, మాజీ సర్పంచులు కిషన్‌రావు, శ్రీనునాయక్, పెద్ద ముణ్యా, ముణ్యానాయక్, రాజునా యక్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

గిరిజన డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు

తంగళ్లపల్లి(సిరిసిల్ల): తంగళ్లపల్లి మండలకేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.రజిని ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ డిగ్రీ సీబీఎస్ విధానంలో ఫిజికల్ సైన్స్, లైఫ్ సైన్స్, బీకామ్ సీఏ, బీఏ కోర్సులు ఉన్నాయని అర్హత కలిగిన గిరిజన, గిరిజనేతర బాలికలు టీజీయూజీ సెట్2024–25, దోస్త్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9502082958 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

కోర్టుకు హాజరుకాని ఐదుగురి రిమాండ్

తంగళ్లపల్లి(సిరిసిల్ల): వివిధ కేసుల్లో కోర్టు వాయిదా రోజున హాజరుకాని ఐదుగురిని మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై దాస సుధాకర్ తెలిపారు. ఇందిరమ్మకాలనీకి చెందిన పల్లవి ఏసురాజు, రాజేశ్వరి, సిరిసిల్లకు చెందిన కాసర్ల సాయికుమార్, రహీంఖాన్‌పేటకు చెందిన గుడిసె దేవయ్య, చింతలఠానకు చెందిన కొక్కుల రోహిత్‌లపై నాన్ బెయిలబుల్ వారంట్ జారీ కావడంతో వారిని రిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు

నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి జరిమానా

రుద్రంగి(వేములవాడ): బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి తహసీల్దార్ శ్రీలత రూ.30వేలు జరిమాన విధించారు. ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపిన వివరాలు.. మండలకేంద్రానికి చెందిన గ్లోలెం నర్సింగ్ ఇసుక అక్రమరవాణా చేస్తూ పట్టుబడగా తహసీల్దార్ ఎదుట బైండోవర్ అయ్యాడు. మళ్లీ ఇసుక అక్రమంగా తరలిస్తూ పట్టుబడడంతో కేసు నమోదైంది. దీంతో నర్సింగ్‌కు జరిమాన విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

నియామకం

తంగళ్లపల్లి: జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్‌గా మండలంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకుడు మధుకర్ (ఛోటు) నియామకమయ్యారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కో–ఆర్డినేటర్ నవీన్ ఉత్తర్వులు జారీచేసినట్లు ఛోటు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కోనరావుపేట: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. గత 6 నెలలుగా వేతనాలు రావడం లేదని, ఇతర బిల్లులు సైతం చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారరన్నారు. మధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్, ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల, కార్మికులు మ్యాకల కవిత, గడప సంధ్య, పులి వసంత, బండి దేవవ్వ, రాధ, తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ అప్పగింత

తంగళ్లపల్లి(సిరిసిల్ల): తంగళ్లపల్లి గ్రామానికి చెందిన ఉదయ్ చౌదరి తన సెల్‌ఫోన్ పోగొట్టుకోగా సీఈఐఆర్‌తోగుర్తించి మంగళవారం అప్పగించినట్లు ఎస్సై దాస సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా కానిస్టేబల్ శ్రీకాంత్‌ను ఎస్సై అభినందించారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

కోనరావుపేట: మండలంలోని వెంకట్రావుపేట గ్రామ ఎంపీటీసీ పల్లె మంజుల రవీందర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన మంజుల అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయడంలేదన్నారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యకు లేఖ పంపినట్లు వివరించారు.

హర్షవర్ధన్ రెడ్డిపై దుష్ప్రచారం తగదు

తంగళ్లపల్లి(సిరిసిల్ల): తెలంగాణ పీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిపై కొన్ని శక్తులు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నాయని సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అయ్యన్నగారి హరికృష్ణారెడ్డి అన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న 317 జీ వో, సీపీఎస్ రద్దు వంటి సమస్యలపై హర్షవర్ధన్ రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి విన్నవిస్తున్నారని తెలి పారు.

విద్యార్థులకు అవగాహన

గంభీరావుపేట: మండలంలోని దమ్మన్నపేట మోడల్ స్కూల్‌లో పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. బ్యాంకుల్లో ఖాతాలు తెరవడం, ఖాతాల రకాలు, బీమా పాలసీలు, మ్యూచువల్ ఫండ్స్, సుకన్య సమృద్ధి యోజన, ఏటీఎం కార్డుల వినియోగం, నెట్ బ్యాంకింగ్ సందర్భంలో ఓటీపీ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్‌బీఐ అసిస్టెంట్ మేనేజర్ కుమార్ వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య ఉపకేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీపీ పిల్లి రేణుక, జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండలంలోని కిష్టంపల్లిలో రూ.18లక్షలతో నిర్మించనున్న ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. సెస్ డైరెక్టర్ కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ అనసూయ, ఎంపీడీవో సత్తయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు గిరిధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్, బాబు, బుచ్చాగౌడ్, సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన


భూమిపూజ చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లిలో పైపులైన్, కొత్త బస్టాండ్‌లో డ్రెయినేజీల నిర్మాణాలకు రూ.20 లక్షలు మంజూరుకాగా మంగళవారం కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మండలానికి రూ.1.65కోట్లు పలు అభివృద్ధి పనులకు నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి సహకారంతో మంజూరు చేసినట్లు తెలిపారు. ఎంపీటీసీ అనసూయ, నాయకులు ఎస్‌కే గౌస్, గిరిధర్ రెడ్డి, చెన్నిబాబు, శ్రీనివాస్ గౌడ్, జబ్బార్, చేపూరి రాజేశం, బండారి బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కొత్త పనులు చేపట్టాలి

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ నాయకులు గతంలో మంజూరైన పనులు చేయడంతోపాటు కొత్త పనులు చేపట్టాలని జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కిషన్‌దాస్‌పేట, నారాయణపూర్, బండలింగంపల్లి గ్రామాలకు ఆరోగ్య ఉప కేంద్రాలను మంజూరు చేసి రూ.20లక్షల చొప్పున నిధులు ఇచ్చినట్లు గుర్తుచేశారు. గతేడాది రూ.కోటితో మినీస్టేడియం పనులు మంజూరు చేశారన్నారు. ఆ పనులు తమ ఖాతాలో వేసుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.80 లక్షలు మంజూరు చేసినట్లు ప్రకటించుకోవడం హాస్యాస్పదమన్నారు. సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



వేములవాడఅర్బన్: వేములవాడ మండలం సంకెపల్లిలో రూ.14 లక్షల ఎంపీ నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎంపీటీసీ బుర్ర లహరిక శేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం భూమిపూజ చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ హాజరయ్యారు. ఎంపీటీసీ మాట్లాడుతూ సంకెపల్లి గ్రామ అభివృద్ధికి సీసీరోడ్లు, మురుగుకాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చింతపల్లి వెంకటేశ్వర్ రావు, జింక అనిల్, గుండకార్ల లక్ష్మణ్, జింక శ్రీనివాస్, నాగుల రాము, సురేశ్, సిలివేరి ప్రశాంత్, నాగుల పూర్ణచంద్, జింక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సిద్ధోగం వేడుకలు


దప్పుచప్పుళ్ల మధ్య బోనాలతో వెళ్తున్న గ్రామస్తులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లో మూడ్రోజులుగా కొనసాగుతున్న ఎల్లమ్మ సిద్ధోగం వేడుకలు మంగళవారం ముగిశాయి. చివరి రోజు ఎల్లమ్మతల్లికి బోనాలు తీశారు. శివసత్తుల పూనకాలు, బైండ్ల వాళ్ల గాండ్రింపులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉదయం ఎల్లమ్మ–జమదగ్నిల కల్యాణ వేడుకలను వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం నాగవెల్లిపట్నం, గావుపట్టు కార్యక్రమాలు జరిపించారు. దాదాపు 4వేల మంది గ్రామస్తులకు అన్నదానం చేశారు. ఎంపీపీ పిల్లి రేణుక, జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ అఫేరా సుల్తానా, మాజీ సర్పంచ్ నర్సయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ మోహన్‌కుమార్, గౌడసంఘం ప్రతినిధులు బొల్గం రాధాకృష్ణ, బొల్గం గోవర్ధన్, వీరాగౌడ్, లింగాల రాజు, పాముల శ్రీనివాస్, పల్లె రాజు, లింగాల యాదగిరిగౌడ్, బొల్గం దిలీప్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


ముస్తాబాద్ : సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


కోనరావుపేట: మంగళ్లపల్లిలో క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్తులు

ముస్తాబాద్: పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి పేదల గుండెల్లో నిలిచారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోసీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బాల్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్‌బెడ్ రూం ఇళ్ల పేరుతో ఒక్క ఇల్లు నిర్మించలేదన్నారు. జెడ్పీటీసీ గుండం నర్సయ్య, ఎంపీటీసీ శ్రీనివాస్, డీసీసీ ఉపాధ్యక్షుడు రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల్‌కార్ శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, కొండం రాజిరెడ్డి, వెల్ముల రాంరెడ్డి, కిషన్‌రావు, దీటి నర్సింలు, తలారి నర్సింలు, రాజేశం, సత్తయ్య, సత్యం, ప్రశాంత్, బాలసాని శ్రీను, నరేశ్, ఎల్సాని దేవయ్య, శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని మంగళ్లపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటానికి గ్రామస్తులు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. గ్రామంలో గృహజ్యోతి పథకంలో భాగంగా మంగళవారం విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లులను అందించారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ప్రారంభించిన నేపథ్యంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బాదవేణి బాలరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు షేక్ పిరోజ్‌పాషా, నాయకులు అవురం సురేశ్, ఉప్పుల మల్లేశం, బాదినేని శేఖర్, మల్లేశం, మల్లయ్య, ఎస్. మల్లయ్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిన సందర్భంగా మండలంలోని కొత్తపల్లిలో కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు 21శాతం ఫిట్‌మెంట్ ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలుక రాజు, దమ్మ శ్రీనివాస్‌రెడ్డి, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరుచేస్తూ రూ.300 కోట్ల నిధులు మంజూరు చేసిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన అనంతరం మాట్లాడారు. పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, బుచ్చాగౌడ్, రామచంద్రం, బాల్‌రెడ్డి, కిషన్, పాల్గొన్నారు.

కరాటే బెల్టుల ప్రదానం

సిరిసిల్లకల్చరల్: స్కార్క్ కుంగ్‌ఫూ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న కరాటే విద్యార్థులకు మంగళవారం బెల్టుల ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. వెంకంపేటలోని సాయికృష్ణ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో సుమారు 120 మంది శిక్షకులు పాల్గొన్నారు. మాస్టర్ వడ్నాల శ్రీనివాస్ సారథ్యంలో అర్హత ఆధారంగా బ్లాక్, ఎల్లో, బ్రౌన్, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, పర్పుల్ బెల్టులు సాధించారు. బ్లాక్ బెల్ట్ సాధించిన వారిలో ఎనగందుల శ్రీనివాస్, గనవేని ప్రవల్లిక, వాసం సూచిత్, దరహాస్, ఎర్నా రాజశేఖర్, సహస్మిహ, దూడం అర్జున్, ధర్మేందర్ ఉన్నారు. హ్యాండ్ బేర్, నాన్‌చాక్, స్టిక్స్, తల్వార్‌తో చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. విజేతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.







సిరిసిల్లటౌన్/ చందుర్తి/ ముస్తాబాద్/ కోనరావుపేట/ గంభీరావుపేట/ వీర్నపల్లి/ ఎల్లారెడ్డిపేట/రుద్రంగి: కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల మైదానంలో నిర్వహించిన బీఆర్ఎస్ కదనభేరి సభకు సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల నుంచి మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తుల తరలివెళ్లారు. బస్సుల్లో పెద్ద ఎత్తున సభకు తరిలారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.